కొత్తగూడెంలో ఎంపీ నామ
## విస్తృత పర్యటన

3

keratam.in www.digital.keratam.in
# కెరటం
సోమవారం, 15 మే 2023 పేజీలు 08

# గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

## అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిచిన పినపాక నియోజకవర్గం

- రూ.100 కోట్ల నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు
- ప్రజల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వం
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- మణుగూరు మండలంలో సుమారు రూ.కోటి అంచనాతో అభివృద్ధి పనులు
- 23 సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన
- బైక్‌పై విస్తృతంగా పర్యటించి ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపనలు



**శామ్, మే14(కెరటం ప్రతినిధి)**

గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధికి కేరాఫ్‌గా పినపాక నియోజకవర్గం నిలిచిందని, రూ.100 కోట్ల నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రజల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు బైక్‌పై విస్తృతంగా పర్యటించి రాజీవ్ గాంధీ నగర్, అశోక్ నగర్, పూజారి నగర్, వాగు మల్లారం, వెంకటపతి నగర్ గ్రామాలలో సుమారు కోటి రూపాయల అంచన వ్యయంతో నిర్మించనున్న 23 సీసీ రోడ్లల నిర్మాణ పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు మాట్లాడుతూ... పినపాక నియోజకవర్గం అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిచింది అన్నారు. 100 కోట్ల నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం కేసీఆర్ రాష్ట్రప్రభుత్వం పాటుపడుతున్నదని ఆయన అన్నారు. గ్రామాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ పని చేస్తుంది అన్నారు. పల్లెలలో మౌలిక సదుపాయాలు కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నది



అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి అన్నారు. గ్రామాల సర్వతో ముఖాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. ప్రజల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. తెలంగాణలో కోట్లాది రూపాయలతో గ్రామాలలో మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారన్నారు. గ్రామాలు పట్టికొమ్ము లాంటివని అలాంటి గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు కేటాయించి గ్రామాల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి గ్రామాల్లో నిధులు కేటాయించి సిసి రోడ్ల మురుగు కాలువల నిర్మాణంతో పాటు మంచినీటి సౌకర్యం కుల సంఘాల భవనాలు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అలాగే సీఎం కేసీఆర్ వేసే పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంట్లో లబ్ధిదారులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.




డా.గడల పర్యటన
## గ్రాండ్ సక్సెస్
- రెండు రోజులు కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృత పర్యటన
- హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు
- పలువురి నూతన వధూవరులను ఆశీర్వదించిన డా.గడల
- హెచ్ఎం టివి రిపోర్టర్ కృష్ణంరాజు కుటుంబ సభ్యులను పరామర్శ

4


బిఆర్ఎస్ బలం..
## బలగం కార్యకర్తలే
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తాం...
- తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుంది
- సీఎం కేసీఆర్ పాలనలో గడపగడపకు సంక్షేమ పథకాలు
- పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలి
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

2

# బిఆర్ఎస్ బలం..
# బలగం కార్యకర్తలే

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తాం...
- తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుంది
- సీఎం కేసీఆర్ పాలనలో గడపగడపకు సంక్షేమ పథకాలు
- రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారం చేపట్టనున్నది
- పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలో ఆత్మీయ సమ్మేళనం
- హాజరైన ఎంపీ నామ, రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు




**శామ్, మే14(కెరటం ప్రతినిధి)**

బిఆర్ఎస్ బలం, బలగం కార్యకర్తలేనని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తామని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందని, సీఎం కేసీఆర్ పాలనలో గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారం చేపట్టనున్నదని, అందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని టేకులపల్లి మండలంలో సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌కు బలం బలగం కార్యకర్తలేనని వారి కృషితోనే పార్టీ మన గడుగు సాధిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. రాష్ట్రంలో పారదర్శక పాలన సాగుతున్నదని దీంతో గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారం చేపట్టనున్నదని ఆయన అన్నారు, పార్టీ నాయకులు ,కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 2023లో జరిగే ఎన్నికలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఐదు అసెంబ్లీ సీట్లు గెలిపిస్తామన్నారు వేలకోట్ల రూపాయల నిధులతో జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు. పార్టీ క్యాడర్‌ను సమర్థవంతంగా వినియోగించుకొని ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని అన్నారు దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయి అన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైతుబంధు బీమా లాంటి సంక్షేమ ఫలాలు నేరుగా అందుతున్నాయి అని అన్నారు.







## ఘనంగా హనుమాన్ జయంతి

### రథయాత్రలో పాల్గొన్న బీజేపీ నాయకులు

**శామ్, మే14(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం హనుమాన్ జయంతి ఉత్సవాలను బజరంగ్ దళ్, హనుమాన్ సేన ఆధ్వర్యంలో కొత్తగూడెం విద్యానగర్ కాలనీ నుండి ప్రారంభమైన హనుమాన్ రథయాత్ర వైభవంగా నిర్వహించారు. ఈ యాత్రలో భద్రాది కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరావు గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోనేరు నాగేశ్వరరావు, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ అగ్రవాల్, సువర్ణ కంటి మోహన్ రావు గౌడ్ ,బీజేవైఎం నాయకులు ప్రదీప్, కిరణ్, హరిహరన్ పాల్గొన్నారు.






## తలసేమియా రహిత సమాజం నిర్మించటానికి అందరూ కలిసి కృషి చేయాలి

### తెలంగాణ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు

**శామ్, మే14(కెరటం ప్రతినిధి)**

యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మే మంత్ ఆఫ్ తలసేమియా కార్యక్రమంలో భాగంగా తలసేమియా వ్యాధి పట్ల అవగాహన పోస్టర్ను విడుదల చేసిన గౌరవనీయులు గద్దల శ్రీనివాసరావు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్యుపరమైన తలసేమియా వ్యాధి. ప్రతి ఒక్కరు కూడా పెళ్లికి ముందు పెళ్లి తర్వాత హెచ్‌బిఏ-2 టెస్టు చేపించుకుంటే తలసేమియా బారి నుండి చిన్నారులను కాపాడుకోవచ్చు అని అన్నారు. అందరికీ అవగాహన రావడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు ధీరజ్, వినయ్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.




## నాన్నకు ప్రేమతో...

### తండ్రి జ్ఞాపకార్థం క్రీడాకారులకు టీషర్ట్స్ అందజేసిన లావుడ్యా పూర్ణ

**శామ్, మే14(కెరటం ప్రతినిధి)**

బిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్య పూర్ణ తండ్రిగారైన స్వర్గీయ లావుడ్య భద్రు జ్ఞాపకార్థంగా పెద్దతండ క్రికెట్ క్లబ్, రెండు టీం సభ్యులకు, అనగా 22 క్రీడాకారులకు టీ షర్ట్‌లను బహుమానంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సూచనలతో లావుడ్య పూర్ణ అందించడం జరిగింది. ఈ సందర్భంగా టీం సభ్యులందరూ పూర్ణకి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా పూర్ణ మాట్లాడుతూ రానున్న కాలంలో మీ అందరి సహకారాలతో గ్రామ అభివృద్ధికి, సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి తోడ్పాటు అవుతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ లక్ష్మిదేవిపల్లి మండలం సెక్రెటరీ తర్వాత సురేష్, భూక్యా వర్మ, నునవత్ అశోక్, వినోద్, సురేష్ బాబు, శ్రీహరి, చంటి, గణేష్, లోకేష్, వీరన్న నాయక్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ఎంపీ నామ విస్తృత పర్యటన

**శామ్, మే14(కెరటం ప్రతినిధి)**

బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం సాయంత్రం నుంచి భద్రాద్రి కొత్తగూడెం, పాల్వంచ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు వివాహాలు, రిసెప్షన్‌లకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. సుజాత నగర్ మండలం కోయగూడెం గ్రామంలో జర్పుల లక్ష్మి - రాంజీ నాయక్(లేటు) కుమారుడి వివాహం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం వారింటికెళ్లి నూతన వధువరులను ఆశీర్వధించి, శుభాకాంక్షలు తెలిపారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో వాసిరెడ్డి మురళి - లక్ష్మీ కుమారుడు గోపీచంద్ - రుషిత వివాహం శనివారం జరిగింది. ఈ సందర్భంగా నామ వారింటికెళ్లి నూతన వధువరులు ఆశీర్వదించి, దీవెనలు అందించారు. కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. పాల్వంచలోని సుగుణ గార్డెన్స్‌లో ఖండవిల్లి వీర్రాజు (శ్రీకాంత్ ) - సూర్య ప్రభావతి కుమారుడు లోహిత్ - నిహారిక వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.



**కుటుంబాలకు నామ పరామర్శలు - సానుభూతి**

చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో చంద్ర మధుసూదన్ రావు భార్య ఝాన్సీ ఇటీవల చనిపోయారు. ఆదివారం వారింటికెళ్లి ఝాన్సీ చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. కొత్తగూడెం టౌన్‌లోని శ్రీనగర్ కాలనీకి చెందిన సింగరేణి ఉద్యోగి గుగిళ్ల భద్రయ్య కుమారుడు భరత్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. నామ వారింటికెళ్లి భరత్ చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, నివాలర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపి, ధైర్యం చెప్పారు. రైటర్ బస్తీలో ఇటీవల మృతి చెందిన తుంగటూరి కుమారస్వామి ఇంటికెళ్లి వారి చిత్ర పటానికి పూల మాల వేసి, సంతాపం తెలిపి, నివాలర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి, ధైర్యం చెప్పారు.

బీఆర్ఎస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజుగౌడ్ తండ్రి రాజమల్లుగౌడ్ ఇటీవల చనిపోయారు. ఈ సందర్భంగా నామ ఒడ్డుగూడెం లోని వారింటికెళ్లి రాజు మల్లుగౌడ్ చిత్ర పటానికి పూల మాల వేసి, సంతాపం తెలిపి, నివాలర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని ఓదార్పు కల్పించారు. అనారోగ్యంతో చికిత్స పొంది, సీతారామపట్నంలోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కేటీపీఎస్ రిటైర్డ్ ఉద్యోగి తాళ్లూరి చందర్ రావుని నామ పరామర్శించి, ధైర్యం చెప్పి, ఓదార్చారు.

ఈ సందర్భంగా కేటీపీఎస్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఉద్యోగులు చాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెన్కో అతిథి గృహంలో నామ నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలసి సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమాల్లో జెట్పీ వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు మోర భాస్కర్, లగడపాటి రమేష్, ఎస్‌విఆర్‌కె ఆచార్యులు, రమణమూర్తి నాయుడు, కనగాల ఆనంతరాములు, గుగులోత్ కృష్ణ, పరుచూరి కృష్ణమోహన్, రజాక్, రాజేంద్రప్రసాద్, కుమారస్వామి, కొట్టి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, శేషాద్రి వినోద్, తొగరు రాజశేఖర్, దిడ్డి రామన్, భూపతి శ్రీనివాస్, మధుసూదన్, వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర రావు, మచ్చా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.








## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా

**శామ్, మే14(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో హనుమాన్ జయంతి సందర్భంగా కిరణ్, దాము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుక్య రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు చిలుక రవి,సుజాత నగర్ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ (సంపు), ఫిష్ వెంకట్, పోస్ట్ ఆఫీస్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో డబల్‌ఇంజన్ బిజెపిని “ఢీ” కొట్టిన కాంగ్రెస్

- కర్ణాటక కాంగ్రెస్ గెలుపు పట్ల హర్ష వ్యక్తం చేసిన పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గద్దల రమేష్

**శామ్, మే14(కెరటం ప్రతినిధి)**



కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించటంపై పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ గద్దల రమేష్ హర్షం వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ కర్ణాటక గెలుపు దేశానికి ఓ సందేశమని వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రాల్లో కాంగ్రెస్ వస్తుందని ఇక బిజెపికి బిఆర్ఎస్ కి రోజులు దగ్గరపడ్డాయని అయినా అన్నారు. కర్ణాటకలో డబల్ ఇంజన్ బిజెపి అవినీతి ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపారన్నారు కర్ణాటకలో మోదీ పదిసార్లు రోడ్ షోలు చేసిన ప్రజలు పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చిందని, కాంగ్రెస్‌ను ఇక ఏది ఆపలేదు అని మొన్న హిమచల్ ప్రదేశ్ నిన్న కర్ణాటక రేపు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని 2023లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ గెలుపును ఆకాంక్షించే నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ జెండా ఎగరవేసేలా కృషి చేయాలని అయినా అన్నారు. కర్ణాటకలో గెలుపు కోసం కృషిచేసిన స్పష్టమైన మెజార్టీ అందించిన కర్ణాటక ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలియజేసినారు.

## ఘనంగా హనుమాన్ జయంతి

**శామ్, మే14(కెరటం ప్రతినిధి)**

రుద్రంపూర్ లో వేంచేసి ఉన్న శ్రీ సీతారామ దేవాలయంలో రుద్రంపూర్ హనుమాన్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో, దేవాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో 108 పర్యాయములు హనుమాన్ చాలీసా మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సింగరేణి ఏరియా జిఎం జక్కం రమేష్ వారి కుటుంబంతో హాజరైనారు అదేవిధంగా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ , సర్పంచ్ గుమ్మడి సాగర్ దేవాలయ ధర్మకర్త కమలాకర్ ,ఆలయ అధ్యక్షులు ఉపేందర్, ఆలయ సలహాదారు శ్రీ లట్టి జగన్మోహన్ , గుడి కమిటీ సభ్యులు, భక్తులు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని హనుమాన్ జయంతి ఉత్సవాలను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.

# డా.గడల పర్యటన గ్రాండ్ సక్సెస్

- రెండు రోజులు కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృత పర్యటన
- హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు
- పలువురి నూతన వధూవరులను ఆశీర్వదించిన డా.గడల
- హెచ్ఎం టివి రిపోర్టర్ కృష్ణంరాజు కుటుంబ సభ్యులను పరామర్శ



**శామ్, మే14(కెరటం ప్రతినిధి)**

డా.గడల పర్యటన గ్రాండ్ సక్సెస్ అయ్యింది. రెండు రోజుల పాటు కొత్తగూడెం నియోజకవర్గంలో విస్తృత పర్యటన చేశారు. కొత్తగూడెం,సుజాతనగర్ పరిసర ప్రాంతాల్లో పలువురిని పరామర్శించి పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన డా.గడల శ్రీనివాసరావు హనుమాన్ జయంతి సందర్భంగా పాల్వంచ మండలం బసవతారక కాలనీలోగల హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు డా.గడల శ్రీనివాస రావు మాట్లాడుతూ.. అభయ ఆంజనేయ స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విద్యాబుద్ధులతో, లక్ష్మీ కటాక్ష ధైర్య సాహసములతో ఉండాలని కోరుకున్నారు.


అనంతరం గుడి ప్రాంగణంలో ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగినది. జీ.ఎస్.ఆర్ యువసేన సభ్యులు సయ్యద్ అర్షద్ గృహంలో సందడి చేశారు సుజాత నగర్ మండలం సీతంపేట బంజర ఆటో యూని యన్ ప్రెసిడెంట్ బోడ రవి అమ్మ ఇటీవల అనారో గ్యంతో బాధపడుతుందని తెలుసు కొని పరామర్శిం చారు. అనంతరం సొసైటీ డైరెక్టర్ గుగులోత్ చందర్ భార్యని పరామర్శించారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాధవత్ లక్ష్మిని పరామర్శించారు.

అనంతరం గుగులోత్ నెహ్రూ, గుగులోత్ రాములు కుమారుల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించారు. అనంతరం సింగభూపాలెం సర్పంచ్ సోదరుడిని పరామర్శించారు. ఇదే గ్రామంలో కరెంట్ షాక్ గురైన ప్రవీణ్‌ని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సింగభూపాలెం సీఎస్ఐ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. సుజాతనగర్



హెచ్ఎం టివి రిపోర్టర్ కృష్ణం రాజు తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.







## వైభవంగా బొడ్డురాయి, ముత్యాలమ్మ

# విగ్రహ ప్రతిష్ట వేడుకలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

**శామ్, మే14(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ పట్టణం శేఖర్ బంజర గ్రామంలో నెలకొల్పిన బొడ్డురాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోటీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మరియు పూజారులు ఎడవల్లి కృష్ణకు స్వాగతం పలికి శాలువాతో సంత్కరించారు. ఈ కార్యక్రమం ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ బొడ్రాయి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి హాజరవ్వడం చాలా సంతోషంగా ఉందని, ఆ ముత్యాలమ్మ తల్లి అందరినీ చల్లగా చూడాలని, అందరూ ఆయు:ఆరోగ్యాలతో ఉండాలి అని కోరుకున్నారు. ఆలయ అభివృద్ధికి ఎడవల్లి కృష్ణ పదివేయిల రూపాయలు విరాళంగా ఇచ్చారు. పూజల అనంతరం పూజారులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, పాల్వంచ పట్టణ ఓబీసీ అధ్యక్షులు బాణాల నరసింహ చారి, బాలు నాయక్, గ్రామ పెద్దలు, మహిళలు తదితులు పాల్గొన్నారు.



# బీఎస్పీ విధానాలను వివరిస్తాం

**ప్రతీ ఓటరును కలుస్తాం.. ఆలోచింపజేస్తాం**

**బీఎస్పీ రాష్ట ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

**శామ్, మే14(కెరటం ప్రతినిధి)**

ఈ ఏడాది మే 14 నుంచి కొత్తగూడెం నియోజకవర్గంలో ఉన్న ఓటు హక్కు కలిగిన ప్రతీ ఒక్కరిని వ్యక్తిగతంగా కలిసి బీఎస్పీ పార్టీకి ఎందుకు ఓటు వేయాలో వారికి అర్థం అయ్యే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని ఆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ తెలిపారు.ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి పట్టణంలోని పాత కొత్తగూడెంలో ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు వెయ్యి మంది ఓటర్లను కలవాలని లక్ష్యంగా నిర్ధేశించుకుని అందుకు తగ్గట్టుగా ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతున్నామని వివరించారు రాష్టం ఏర్పడిన తరువాత.రెండు పర్యాయాలు అప్పటి టిఆర్ఎస్





ఇప్పటి బీఆర్ఎస్ ను గెలిపించి ఏ విధంగా మోసపోయారో సవివరంగా చెబుతున్నామని ప్రజల నుంచి తమకు మంచి స్పందన వస్తోందని ఆయన పేర్కొన్నారు.తాము అధికారంలోకి వస్తే వారికి చేసే మేలుతో పాటు, చేపట్టే అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరిస్తున్నట్లు చెప్పారు..ఎన్నికలకు మరో ఆరు నెలలు మాత్రమే గడువు ఉండడంతో కొత్తగూడెం నియోజకవర్గంలో కొంతమంది అవినీతి పరులు అక్రమ మార్గంలో సంపాదించిన సొమ్ముతో పోటి చేయాలని చూస్తున్నారని అటువంటి వారికి ఓటు అనే ఆయుధం ద్వారా సరైన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వంగా రవిశంకర్, ఇమ్మడి కోటి,నర్సమ్మ,సిద్దేల వంశీ, సంజయ్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.



## ఈషా ఐవిఎఫ్ ఫెర్టిలిటీ సెంటర్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా

# ప్రముఖ బాలీవుడ్ నటి భూమికా చావ్లా!

**హైదరాబాద్, మే 2023 :**

మధురమైన మాతృత్వపు కలలను సాకారం చేస్తున్న అత్యాధునికమైన ప్రముఖ సంతానసాఫల్య కేంద్రం –ఈషా ఐవిఎఫ్ ఫెర్టిలిటీ సెంటర్, అంతర్జాతీయ మాతృ దినోత్సవం (ఇంటర్నేషనల్ మదర్స్ డే) సందర్భంగా ప్రముఖ బాలీవుడ్ స్టార్ నటి భూమికా చావ్లాను తన బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక చేసినట్లు ప్రకటించింది. బంజారా హిల్స్‌లోని ఈషా ఐవిఎఫ్ ఫెర్టిలిటీ సెంటర్, సీనియర్ ఐవిఎఫ్ స్పెషలిస్ట్ మరియు వ్యవస్థాపకురాలు అయిన డాక్టర్ చందన లక్కిరెడ్డి, ఈ సందర్భంగా మాతృత్వం మధురిమ కోసం ఆరాటపడుతున్న వారికి 'మహిళలకు మాతృత్వం' అనే అందమైన బహుమతిని కూడా ప్రకటించారు. డాక్టర్ శ్రీవిద్య పర్వతనేని, కన్సల్టెంట్, ఇన్‌ఫెర్టిలిటీ మరియు ఐవిఎఫ్ , ఈషా ఐవిఎఫ్ బీ డాక్టర్ చాందినీ చింత, కన్సల్టెంట్, ఇన్‌ఫెర్టిలిటీ మరియు ఐవిఎఫ్, ఈషా ఐవిఎఫ్ ఇంకా ఈషా ఐవిఎఫ్ సెంటర్‌కు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్లు, పారామెడిక్స్ మరియు ఐవిఎఫ్ ప్రక్రియ ద్వారా సంతానం పొందిన తల్లితండ్రులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.